రాస్ - కృషి విజ్ఞాన కేంద్రం

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూఢిల్లీ

# లంపి స్కిన్ వ్యాధి




వనస్థలి, కరకంబాడి పోస్ట్, రేణిగుంట మండలం - 517520

తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 7981070420

e-mail:rasskvk@gmail.com, website: www.kvkchittoor.org

## లంపి స్కిన్ వ్యాధి

**వ్యాధి కారకం:** ఇది ఒక వైరల్ వ్యాధి, లంపిస్కిన్ వ్యాధి వైరస్ వల్ల వస్తుంది.

**వ్యాధి బారిన పడే పశువులు:** ఆవులు, గేదెలు, మరియు అడవి జంతువులు.

**జూనోటిక్ ప్రాముఖ్యత:** ఈ వ్యాధి జంతువుల నుండి మనుషులకు సోకదు, అదే విధంగా వ్యాధి బారిన పడిన పశువుల పాలు తీసుకున్నా ఈ వ్యాధి వచ్చే ప్రమాదం లేదు.

**లక్షణాలు:**

- ఈ వ్యాధి సోకిన పశువులకు జ్వరం రావడం, మేత సరిగా తీసుకోకపోవడం, జొళ్ళు కారడం గమనించవచ్చు.
- అదే విధంగా పాల ఉత్పత్తి (దిగుబడి) తగ్గిపోతుంది.
- ఎక్కువగా వ్యాధి సోకిన పశువులలో శరీరం అంతా బుడిపలు ఏర్పడతాయి, ఇవి శరీరం అంతా వ్యాపించి ఉంటాయి. ఈ బుడిపలు క్రమంగా పెద్దగా పెరిగి (1–5 సెం.మీ పరిమాణం) నొప్పిని కలిగిస్తూ క్రమంగా పగిలి గాయాలుగా ఏర్పడడం గమనించవచ్చు.
- ఈ గాయాలకు చికిత్స చేయనట్లయితే ఈగలు వాలి పురుగులు పడటం గమనించవచ్చు.





## వ్యాప్తి:

- ఇది ముఖ్యంగా రోగ నిరోధకశక్తి తక్కువగా ఉన్న పశువులకు మరియు దూడలకు ఎక్కువ సోకుతుంది.
- దోమలు, ఈగలు, పిడుదులు, పేలు ద్వారా ఒక పశువు నుండి మరొక పశువుకు వ్యాప్తి చెందుతుంది.
- అదే విధంగా కలుషితమైన మేత, నీరు మరియు పరిసరాల వలన కూడా వ్యాప్తి చెందుతుంది.

## నివారణ చర్యలు:

- ప్రధానంగా పశువులను దోమలు, ఈగలు, పిడుదుల బారిన పడకుండా చూసుకోవాలి. అందుకోసం పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకోవడం మరియు ఈగల వికర్షకాలు (Fly repellents) ని వాడడం చేయాలి.
- వ్యాధి సోకిన పశువులను వేరే పశువుల నుండి వేరు చేసి, మేత నీరు వేరే తొట్టిలో పెట్టాలి.
- మిగిలిన పశువులకు వ్యాధి సోకకుండా పశువుల షెడ్‌ను 1% ఫార్మలిన్ లేదా 3% బ్లీచింగ్ తో శుభ్రపరుచుకోవాలి. మేత మరియు నీటి తొట్టెలను శుభ్రం చేసి మేత వేయాలి.
- వ్యాధి సోకిన పశువుల చికిత్స కొరకు కొత్త సూదులను వాడాలి, వాటిని మరలా వేరే పశువులకు వాడకూడదు.
- వ్యాధి నివారణ కోసం తాత్కాలికంగా గోట్‌పాక్స్ వ్యాక్సిన్‌ను ముందస్తుగా వేయవచ్చును.
- అదే విధంగా వేపాకు పొగను పశువుల పాకకు పెట్టినట్లయితే వ్యాధి వ్యాప్తి అనేది తక్కువగా ఉంటుంది.

## చికిత్స

**(మొదటి మిశ్రమం) ఒక డోస్**

తమలపాకులు–10, మిరియాలు–10 గ్రాములు, ఉప్పు–10 గ్రాములు

పైన పేర్కొన్న పదార్థాలు అన్నీ తగినంత బెల్లంతో కలిపి పేస్టులాగా చేసి ఒక డోసుగా తినిపించాలి.

మొదటి రోజు ప్రతి 3 గంటలకు ఒక సారి, రెండవ రోజు నుండి రోజుకు మూడు సార్లు తినిపించాలి.

**(రెండవ మిశ్రమం) రెండు డోసులు**

| | |
|---|---|
| ధనియాలు – 10 గ్రాములు, | చిన్న ఉల్లిపాయలు – 2, |
| జీలకర్ర – 10 గ్రాములు, | వేప ఆకులు – చారెడు, |
| పసుపు – 10 గ్రాములు, | సబ్జ ఆకులు – చారెడు, |
| బెల్లం – 100 గ్రాములు, | నేలవేము ఆకుల పొడి – 30 గ్రాములు, |
| వెల్లుల్లి – 2 రెబ్బలు, | తులసి ఆకులు – ఒక గుప్పెడు |

పైన పదార్థాలు అన్ని కలిపి చిన్న మోతాదులో తినిపించాలి. మొదటి రోజు ప్రతి 3 గంటలకు ఒక సారి రెండవ రోజు నుండి రోజుకు మూడుసార్లు తినిపించాలి.

**చర్మం మీద పూత మందు (గాయాలకు):**

- వేప నూనె పూతలాగా పట్టించాలి (ఈగలు వాలకుండ). వెల్లుల్లి, పసుపు, వేప ఆకులు, తులసి ఆకులు, కొబ్బరి నూనెలో మరిగించి, చల్లార్చి గాయాలకు పట్టించాలి.
- పురుగులు ఉన్నట్లు అయితే సీతాఫలం ఆకుల పేస్టును కాని, కర్పూరంలో కలిపిన కొబ్బరి నూనెను కాని రాయాలి.

**పర్యవేక్షణ:** డా. యస్. శ్రీనివాసులు, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్
**సంకలనం:** డి. అనూష, పశు వైద్య విభాగము